ఆదిలాబాద్ సూర్య

18వ వసంతంలోకి...

www.suryaa.com

మంగళవారం 22 ఏప్రిల్ 2025 పేజీలు 05

★మంచిర్యాల ★ నిర్మల్ ★కొమురం భీం ఆసిఫాబాద్




## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై
# ప్రత్యేక చర్యలు

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్ 21,సూర్య మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ సదావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్‌రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి నుండి దరఖాస్తులు స్వీకరించారు. భీమిని మండలం చిన్నగుడిపేట గ్రామానికి చెందిన రెడ్డి స్వామి తన భూవివాదం విషయంలో తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం నంనూర్ గ్రామానికి చెందిన ఆత్మకూరి అనూష తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన ఎండి. అప్సర్ ఖాన్ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ భూములను అక్రమంగా విక్రయించడంతో పాటు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ( మిగితా....2లో )



## భూ సమస్యల పరిష్కారం కోసం
# భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం



**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**కాగజ్‌నగర్ ,ఏప్రిల్ 21, సూర్య మేజర్ న్యూస్ :** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి ఆర్ ఓ ఆర్ నూతన చట్టాన్ని తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం వంజరి గ్రామంలోని రైతు వేదికలు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలోని హక్కులు, అంశాలపై రైతులకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం రైతులకు ఎంతో మేలు చేస్తుందని, రికార్డులలో ఏవైనా తప్పుల సవరణకు తహసిల్దార్ కార్యాలయంలో సరిచేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ధరణి పోర్టల్‌లోని పార్ట్‌బిలో ఉన్న భూములకు భూభారతి చట్టంలో పరిష్కరించడానికి అవకాశం కల్పించడం జరిగిందని,భూభారతి చట్టంలోని అంశాలు,హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. (మిగితా.. 2లో )

## భూ భారతి ద్వారా పెండింగ్ లో ఉన్న
# సాదా బైనమా దరఖాస్తుల క్రమబద్ధీకరణ

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి,21ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్ :** రైతులకు వారి భూములపై సమగ్ర హక్కులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం భూ భారతి (నూతన ఆర్.ఓ.ఆర్) - 2025 చట్టాన్ని తీసుకువచ్చిందని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. ఆదివారం బాసర రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,



ధరణి ద్వారా పరిష్కారం కాని సమస్యలకు కొత్త భూ భారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సాదా బైనామాల ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయ భూములపై పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ప్రభుత్వం క్రమబద్ధీకరించేందుకు వీలు కల్పించిందని వివరించారు. భూముల హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ కోసం కొత్త చట్టం అమలులో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ఆ దరఖాస్తులను రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. ( మిగితా.. 2లో )

## ప్రధాని మోదీ చేతులమీదుగా
# అవార్డు అందుకున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ ఏప్రిల్ 21,సూర్య మేజర్ న్యూస్** ప్రజాస్వామ్య పరిపాలన ఉత్తమ పురస్కారం 2024 ను ప్రధాని మోది చేతుల మీదుగా ఢిల్లీ లో అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ రాజర్షిష పేర్కొన్నారు. అందరి సహకారంతో అహర్నిశలు కష్టపడి క్రింది స్థాయి అధికారులకు దిశ నిర్దేశం చేస్తూ నార్నూర్ బ్లాక్ అద్భుతమైన మార్పు ప్రగతి సాధించడంలో జిల్లా కలెక్టర్ క్రియాశీలక పాత్ర ఉండడం మూలంగా ప్రధానమంత్రి ప్రజాస్వామ్య పరిపాలన ఉత్తమ పురస్కారానికి ఎంపికయ్యానికలెక్టర్ తెలిపారు. నార్నూర్ అనేక కీలక రంగాలలో ప్రగతిని సాధించింది, ఇందులో గర్భిణీ , శిశు ఆరోగ్యం, ప్రాథమిక శిశు సంరక్షణ, విద్యా ఫలితాలు, డిజిటల్ , ఆర్థిక చేర్పు, గిరిజన సంక్షేమం, ద్వారా మోవా లడ్డు, సహజ వ్యవసాయం, మూడు దశల వ్యవసాయం, చెక్ డ్యామ్స్ నిర్మాణం, మోడల్ సెంటర్, డిజిటల్ ఇండియా , గిరిజన పోషణ్ మిత్ర, వంటి నూతన ఆలోచనల ద్వారా జీవనోపాధి కూడా మంచి పురోగతి సాధించింది ప్రభుత్వ సహకారంతో పాటు, తమ వంతు భాగస్వామ్యం చేయడం వారు అందించిన,సిఎస్ఆర్ ఫండింగ్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలుచేపట్టడం, ముఖ్యంగా నార్నూర్ బ్లాక్ మరింత సుస్థిర అభివృద్ధి సాధించింది. దేశ వ్యాప్తంగా మారుమూల ఉన్న నార్నూర్ బ్లాక్ దేశవ్యాప్తంగా మార్పు తీసుకొచ్చే ఇతర ఆస్పిరేషనల్ బ్లాకుల కోసం ఒక ప్రేరణగా నిలిచిందని పేర్కొన్నారు. అందరి సమిష్టి, సహకారంతో అవార్డును అందుకోవడం గర్వంగా ఉందని అన్నారు.

## బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి- ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్: ఏప్రిల్ 21, సూర్య మేజర్ న్యూస్ :** పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులను సోమవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకొని సత్వరమే పరిష్కరించి న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.



ప్రజా ఫిర్యాదుల విభాగం నందు సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా నలుమూలల నుండి 12 మంది ఫిర్యాదులు రాగా వారి సమస్యలను ఓర్పుగా విన్న జిల్లా ఎస్పీ వారి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా మాట్లాడి దేశానిర్దేశం చేశారు. ప్రజా ఫిర్యాదులను విభాగంలో పలు కుటుంబ కలహాల సమస్యలు, భార్యాభర్తల సమస్యలు, రావడం వాటిని పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా భూతగాదాలు, ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం న్యాయపరంగా నడుచుకోవాలని సూచించారు. వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారం అనంతరం రిపోర్టు దాఖలు చేయాలని పేర్కొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి
# అర్హుల జాబితా రూపొందించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయు తన అందించి స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు లతో కలిసి రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, వెనుకబడిన తరగతులు, అల్ప సంఖ్యాక వర్గాలు, ఇతర వెనుకబడిన తరగతుల అభ్యర్థుల నుండి అందిన దరఖాస్తుల పరిశీలన మార్గదర్శకాలపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, ఎ. పి. ఎం. లు, కార్పొరేషన్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో అందిన దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా నిర్వహించి అర్హులైన వారి జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, కమిటీ సభ్యులు తమ మండలంలో కార్యచరణ రూపొందించుకొని ప్రతి దరఖాస్తును పరిశీలించి అర్హులైన వారి జాబితా రూపొందించాలని తెలిపారు. మే 15వ తేదీ వరకు సర్వే ప్రక్రియ పూర్తి చేసి జిల్లా స్థాయి కమిటీకి జాబితా అందించాలని, బ్యాంకర్ల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన సమయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు / ఆదాయ ధ్రువీకరణ పత్రం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పొందిన కుల ధృవీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదారు పాసుపుస్తకం, సదరం సర్టిఫికెట్, ఇతర ధ్రువపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. జనాభా ప్రాతిపదికన యూనిట్ల కేటాయింపు ఉంటుందని, ఒకే గ్రామంలో ఒక్కటి యూనిట్ కు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించాలని, ఆయా కార్పొరేషన్ల అధికారులు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియలో పాల్గొనాలని తెలిపారు. మండల కమిటీ నుండి జాబితా వచ్చిన అనంతరం మే 21 నుండి 30వ తేదీ వరకు జిల్లాస్థాయి కమిటీ పరిశీలన తరువాత అర్హులైన వారికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదీన మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
మంగళవారం 22 ఏప్రిల్ 2025

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై
# ప్రత్యేక చర్యలు
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

కాసిపేట మండలం పెద్దనపల్లి గ్రామానికి చెందిన కొక్కర లక్ష్మి తాను గతంలో కొనుగోలు చేసిన భూమి నుండి జాతీయ రహదారి విస్తరణలో కొంత భూమి పోయిందని, మిగిలిన భూమికి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం ర్యాలీ గ్రామానికి చెందిన బియ్యాల శంకర్ తనకు గ్రామ శివారులో గల భూమికి సంబంధించి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన ఎస్. అంజయ్య తనకు గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ఇట్టి భూమి నిషేధిత జాబితాలో చేర్చబడిందని, సవరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణంలోని విద్యానగర్కు చెందిన ఆవుల నిర్మల తన తండ్రికి హాజీపూర్ మండలం వేంపల్లి శివారులో లావుని పట్టా భూమి ఉందని, ఆన్లైన్



రికార్డులలో ఇతరుల వివరాలు చూపుతున్నాయని, ఈ విషయంపై విచారించి తన తండ్రి మరణించినందున ఇట్టి భూమిని తన పేరిట విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం ఊరు మందమర్రి గ్రామానికి చెందిన మెరుగు పోసు తనకు వంశ పారంపర్యంగా సంక్రమించిన భూమికి సంబంధించి హద్దులు నిర్ణయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నామని, ఇట్టి భూమికి సంబంధించి హైకోర్టు నందు కేసు కొనసాగుతుందని, భూమి హద్దులు సమర్పించవలసి ఉన్నందున త్వరగా హద్దులు నిర్ణయించి ఇవ్వగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం బి. ఐ.ఎస్. కేర్ యాప్కు సంబంధించిన కరపత్రాలను అవిష్కరించారు. అన్ని ప్రభుత్వ శాఖలు మార్కెట్ లోని ఉత్పత్తులు, బి.ఐ.ఎస్. ప్రమాణాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఉత్పత్తుల నాణ్యత ప్రాముఖ్యత గురించి తెలిసి ఉండాలని, ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను తెలుసుకునేందుకు కేర్ యాప్ ఉపయోగపడుతుందని, ప్లే స్టోర్ ద్వారా యాప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా ఉత్పత్తి ప్రామాణికత, లైసెన్స్ గడువు, లైసెన్దారుని వివరాలు తెలుసుకోవచ్చని, హెచ్.యు.ఐ.డి. హాల్ మార్క్ గల ఆధరణాల ప్రామాణికత తెలుస్తుందని తెలిపారు. వినియోగదారులు తాము కొనుగోలు చేసే వస్తువుల విషయంలో బి.ఐ.ఎస్. యాప్ ద్వారా సరైన వాటిని కొనుగోలు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఐ.ఎస్. జిల్లా ప్రతినిధి రాళ్ళబండి రాజన్న, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసం
# భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

మొదటి పేజీ తరువాయి

శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ చట్టం తీసుకువచ్చి రికార్డులలోని తప్పు-ఒప్పులను సవరించుకునే అవకాశం కల్పించిందని, పట్టా మార్పిడి



సులభమైన పద్ధతిలో జరుగుతుందని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ధరణి స్థానంలో భూభారతి నూతన ఆరోహర్ చట్టం తీసుకురావడంతో రైతులకు, అసలైన భూ యజమానులకు మేలు కలుగుతుందని, గతంలో ధరణి లో ఏదైనా తప్పు జరిగితే పరిష్కరించేందుకు ఎలాంటి అవకాశం ఉండేది కాదని, కానీ భూభారతిలో అప్పిలు వ్యవస్థ తీసుకురావడంతో రైతులకు మంచి జరుగుతుందని అన్నారు. రాజస్వ మండల అధికారి, జిల్లా కలెక్టర్, సి సి ఎల్ ఎ స్థాయిలలో అప్పీలుకు అవకాశం కల్పించడం జరిగిందని, పట్టా మార్పిడిలో సంబంధిత యజమానులు తమ కమతం సంబంధించిన నక్ష జతపరచడం వలన ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పట్టా మార్పిడి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిరణ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు
### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి అర్జి దారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రిబ్బెన మండలం ఎడవెల్లి గ్రామానికి చెందిన రాథోడ్ సుజాత తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్- టి మండల కేంద్రానికి చెందిన మచ్చ సుశీల తన భర్త మరణించినందున వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చింతల మానేపల్లి మండలం రణవెల్లి గ్రామానికి చెందిన చిట్యాల శంకర్ తాను కొనుగోలు చేసిన భూమిని తన తెలియకుండా ఇతరులు పట్టమార్పిడి చేసుకున్నారని, ఇట్టి పట్టాను రద్దుచేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం జెండాగూడ గ్రామానికి చెందిన దుర్గం ధర్మయ్య తమ గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి వెళ్లే రహదారిని కొంతమంది అక్రమంగా ఆక్రమించారని, ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రాజంపేట లోని జూబ్లీ మార్కెట్ లో కూరగాయలు వ్యాపారం చేసుకునే మహిళలు తమ దరఖాస్తులో కొంతమంది వ్యాపారులు గాంధీ చౌక్, వివేకానంద చౌక్ వద్ద కూరగాయల వ్యాపారం చేయడం వల్ల జూబ్లీ మార్కెట్ లో వ్యాపారం చేస్తున్న తమకు నష్టం వస్తుందని, అందరూ ఒకే చోట జూబ్లీ మార్కెట్ లో కూరగాయలు విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. చింతల మానేపల్లి మండలం రణవెల్లి గ్రామానికి చెందిన బిట్టుపెల్లి చంద్రయ్య తనకు గ్రామంలో ఉన్న భూమికి సంబంధించి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం సాలెగూడ గ్రామపంచాయతీ పరిధిలోని భాగ్యనగర్ కు చెందిన లక్ష్మీబాయి తన భర్త మరణించినందున శ్రీకాంత్ పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దహేగాం మండలం ఇట్యాల గ్రామానికి చెందిన కొన్న శంకర్ తనకు క్రమంగా వచ్చే పింఛన్ నిలుపుదల అయిందని, పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.



## భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం హక్కులు, అంశాలపై
# రైతులు అవగాహన కలిగి ఉండాలి
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**సిర్పూర్-టి,ఏప్రిల్ 21, సూర్య మేజర్ న్యూస్ :**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి ఆర్ ఓ ఆర్ నూతన చట్టంలోని హక్కులు, అంశాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లాలోని సిర్పూర్- టి మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం లోని హక్కులు, అంశాలపై రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా లతో కలిసి హాజరయ్యారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టంలోని హక్కులు, అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం రైతులకు ఎంతో మేలు చేస్తుందని, రికార్డులలో ఏదైనా తప్పుల సవరణకు తహసిల్దార్ కార్యాలయంలో సరిచేసుకునే అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ధరణి పోర్టల్ లోని పార్ట్ బి లో ఉన్న భూములకు భూభారతి చట్టం లో పరిష్కరించడానికి అవకాశం కల్పించడం జరిగిందని, భూభారతి చట్టంలోని అంశాలు, హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ చట్టం తీసుకువచ్చి రికార్డులలోని తప్పు-ఒప్పులను సవరించుకునే అవకాశం కల్పించిందని, పట్టా మార్పిడి సులభమైన పద్ధతిలో జరుగుతుందని తెలిపారు. గతంలో ధరణి లో ఏదైనా తప్పు జరిగితే పరిష్కరించేందుకు ఎలాంటి అవకాశం ఉండేది కాదని, కానీ భూభారతిలో అప్పిలు వ్యవస్థ తీసుకురావడంతో రైతులకు మంచి జరుగుతుందని అన్నారు. రాజస్వ మండల అధికారి, జిల్లా కలెక్టర్, సి సి ఎల్ ఎ స్థాయిలలో అప్పీలుకు అవకాశం కల్పించడం జరిగిందని, పట్టా మార్పిడిలో సంబంధిత యజమానులు తమ కమతం సంబంధించిన నక్ష జతపరచడం వలన ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పట్టా మార్పిడి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## భూ భారతి ద్వారా పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా దరఖాస్తుల క్రమబద్ధీకరణ
### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మొదటి పేజీ తరువాయి...

అభ్యంతరాలుంటే కలెక్టర్ వద్ద అప్పీల్, ఆపై ల్యాండ్ ట్రిబ్యూనల్ వద్ద అవకాశాలు ఉన్నాయని వివరించారు. పురాతన అప్పీల్ వ్యవస్థలతో పోలిస్తే, ఈ కొత్త రెవెన్యూ కోర్టుల ద్వారా రైతులకు వేగవంతమైన న్యాయం లభిస్తుందని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు ఉచిత న్యాయ సహాయం అందుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి వార్షికంగా వాటిని ప్రజల ముందు ప్రదర్శిస్తారని, ఆధార్ తరహాలో భూమికి ప్రత్యేక భూదార్ నంబర్ కేటాయించి ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. అనంతరం రైతులు అడిగిన వివిధ భూ సమస్యలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ అవగాహన సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రమణ, తహసిల్దార్ పవన్ చంద్ర, ఎం పి డి ఓ అశోక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రేండ్లగూడ-2 అంగన్వాడీలో
# పోషణ పక్షం నిర్వహణ

**జన్నారం, ఏప్రిల్ 21, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం రేండ్లగూడ-2 అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కవిత మాట్లాడుతూ ప్రతి గర్భిణి అంగన్వాడీ సెంటర్లో నిర్వహించే ఆరోగ్య లక్ష్మి స్కీం ద్వారా అందించే ఒక పూట సంపూర్ణ భోజనాన్ని వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా మూడు, ఆరు సంవత్సరాల పిల్లలని అంగన్వాడికి పంపించాలని, అలాగే వెయ్యి రోజుల సంరక్షణ తో పాటు రక్తహీనత, పరిశుభ్రత పై గర్భిణులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సెంటర్ పరిధిలోని గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ప్రమీల, రాజమణి, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్,ఏప్రిల్21,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన



ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అదనపు కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్, రైతు రుణమాఫీ వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు.అధిక ఉష్ణోగ్రతల కారణంగా, జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి ప్రజల అర్జీలను అదనపు కలెక్టర్ ఫోన్ ద్వారా స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటిని నమోదు చేసుకొని, సంబంధిత అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కొరకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి. ప్రజావాణిలో సమస్య నమోదుకు సంబంధించి రసీదును సంబంధిత వ్యక్తులకు వాట్సప్ ద్వారా అందించారు. ప్రతి సోమవారము ఉదయం 10:30 నుంచి 11 గంటల మధ్యలో, దూర ప్రాంత ప్రజలు 91005 77132 ను సంప్రదించడం ద్వారా తమ సమస్యలను తెలుపవచ్చునన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డిఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### యాసంగి 2022-23 వరిధాన్యం బకాయిలు

## పూర్తిగా చెల్లించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఏప్రల్21, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో యాసంగి 2022-23 సంవత్సరానికి సంబంధించి వరిధాన్యం బకాయి ఉన్న రైస్ మిల్లర్లు బకాయిలను వెంటనే పూర్తిగా చెల్లించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్తో కలిసి జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, రైస్ మిల్లర్లతో బకాయి చెల్లింపులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి 2022-23 సంవత్సరానికి గాను రైస్మిల్లులకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా ఆక్షన్ వరిధాన్యం బకాయి ఉన్న దాదాపు 87 కోట్ల రూపాయలను రైస్ మిల్లర్లు వెంటనే చెల్లించాలని, 1 కోటి రూపాయల లోపు ఉన్న వారు తక్షణమే చెల్లించాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆక్షన్ వరిధాన్యం బకాయి పూర్తి చేసి యాసంగి 2024-25కు సంబంధించి వరిధాన్యం దిగుమతి చేసుకోవడానికి సంసిద్ధంగా ఉండాలని, అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ పౌరసరఫరాల అధికారి, అసిస్టెంట్ గ్రేడ్-1 అధికారి, జిల్లా రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్,సూర్య మేజర్ న్యూస్ :**

భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతులు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు, సోమవారం జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో గల రైతువేదికలో భూచారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ సజావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, తహశిల్దార్ శ్రీనివాస్ లతో కలిసి, హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టంలో హక్కులు, రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాను పుస్తకాలలో భూమి పటం, భూ సమస్యల పరిష్కారానికి అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు,



ఆవాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు. రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ, రికార్డుల నిర్వహణతో పాటు వెనాన వ్రారితంగా హక్కుల రికార్డులు మార్పి ప్రభుత్వం, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్స్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందు పర్చడం జరిగిందని తెలిపారు. భూభారతి నూతన ఆర్.ఓ. ఆర్. చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో వదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఇందు కొరకు కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేసిన మండలంలో జూన్ 2వ తేదీ వరకు సమస్యల పరిష్కరించి, మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి ఆగస్టు 15వ తేదీ లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, సర్వే ప్రక్రియలో సంబంధిత.. సర్వేయర్లు, ఇతర అధికారుల నియామకంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, రైతులకు పట్టాభూమి, తావని



పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, టైటిల్, పొసెషన్ సంబంధిత సమస్యలు, కోర్టులో కొనసాగుతున్న కేసులను మినహాయించి మిగిలిన వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతు ప్రయోజనం దిశగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు యూనిఫాంలో ఉండి వాహన తనిఖీలు నిర్వహిస్తారు..డిఎస్పి జీవన్ రెడ్డి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 21, సూర్య మేజర్ న్యూస్ :**



సివిల్ డ్రెస్సులో పోలీసులు అంటూ వాహన తనిఖీలు నిర్వహించిన, విలువైన ఆభరణాలు, బంగారం అడిగిన, వారు పోలీసులు కాదనే విషయాన్ని గ్రహించి, వెంటనే ఫిర్యాదు చేయాలని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి అన్నారు.ఆదివారం బేల మండలంలో నలుగురు వ్యక్తులు రెండు వాహనాలపై కొబ్బాయ్ గ్రామ శివారు వద్ద మహారాష్ట్ర నుండి వస్తున్న ఒక ద్విచక్ర వాహనంపై ఉన్న దంపతులను ఇద్దరు వ్యక్తులు ఆపి తమ పోలీసులమంటూ ముందు రోడ్డుపై హత్య జరిగిందని వారు బంగారాన్ని లాక్కుంటున్నారు అంటూ, జాగ్రత్తలు చెప్పే విధంగా నటిస్తూ తమ వద్ద ఉన్న బంగారాన్ని తీసి ప్యాక్ చేసి ఇస్తామంటూ చెప్పగా, నమ్మిన బాధితులు తమ బంగారాన్ని తీసి ఇవ్వగా, దానికి బదులుగా వారు ముందుగానే పాకెట్లో గులకరాళ్ళను ఉంచి తిరిగి వారికి బంగారం అని ఇవ్వడం జరిగిందని, కొద్ది దూరం వెళ్లి చూడగా అందులో గులకరాళ్లు ఉన్నాయి అని తెలుసుకొని, మోసపోయామని బాధితులు బేల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, బేలా పోలీస్ స్టేషన్ లో నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వివరాలలో నలుగురు వ్యక్తులు ఇద్దరు పోలీసులుగా ఇద్దరు ప్రజలుగా నటించి బాధితులకు జాగ్రత్తలు చెప్తూనే నటించి ప్రజలను బురిడీ కొట్టిచ్చి మోసం చేశారని తెలిపారు. ఇలాంటి మోసాలు ఇదివరకే ఉట్నూర్, ఇచ్చోడా పోలీస్ స్టేషన్లో జరిగాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సివిల్ డ్రెస్ లో ఉన్న వారూ వాహనాలను ఆపిన తనిఖీలు నిర్వహించిన అప్రమత్తంగా ఉండాలని వెంటనే వారు మోసగాళ్లని తెలుసుకొని ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలీసులు ఎల్లప్పుడూ యూనిఫామ్ ధరించి రోడ్డుపై వాహన తనిఖీలు నిర్వహిస్తుంటారని వారికి సహకరించాలని సూచించారు. పోలీసులు ఎవరు కూడా బంగారం తీసి ఇవ్వమని, కానీ డబ్బులు, విలువైన వస్తువులు తీసి ఇవ్వమని అడగరు అని తెలిపారు. ఈ నలుగురు వ్యక్తులు బేల మండలంలో మోసం చేసిన వారు మొదట మధ్యాహ్నం దాదాపు 12 గంటలకు నిర్మల్ జిల్లాలోని లక్ష్మణ్ చాందా వద్ద కూడా మోసం చేసి బంగారాన్ని అపహరించారానే సమాచారాన్ని తెలిపారు. అప్రమత్తంగా ఉంటూ నూతన పద్ధతులలో మోసం చేస్తున్న ఘరానా మోసగాళ్ల నుండి తప్పించుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పోలీసులు వారిని పట్టుకునే విధంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## విజ్ఞాన శాస్త్రాలపై ఉచిత సైన్స్ శిక్షణ శిబిరం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఏప్రల్21,సూర్య మేజర్ న్యూస్ :**

వేసవి సెలవులలో జిల్లా కేంద్రంలోని సైన్స్ కేంద్రంలో విజ్ఞాన శాస్త్రాలపై ఉచిత సైన్స్ శిబిరం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబులతో కలిసి సైన్స్ సమ్మర్ క్యాంప్ గోడప్రతులను




అవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రయోగాత్మక విద్యను ప్రోత్సహిస్తూ విద్యార్థి దశ నుండి విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంచుకునేలా అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఈ క్రమంలో వేసవి సెలవులలో ఈ నెల 25వ తేదీ నుండి 12 రోజుల పాటు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గల జిల్లా సైన్స్ కేంద్రంలో ఉచిత సైన్స్ శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నూతన ఆవిష్కరణలు రూపొందించడంలో మమేకమై భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. శిబిరం కొరకు ఇప్పటి వరకు 212 మంది విద్యార్థులు తమ వివరాలు నమోదు చేసుకున్నారని, ప్రభుత్వ సంబంధిత పాఠశాలలలో 9, 10 తరగతుల విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, 6 నుండి 10 తరగతుల వరకు ఉన్న పాఠ్యాంశాల సైన్స్ ప్రయోగాలను విద్యార్థులతో ప్రత్యక్షంగా చేయించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి రోజు ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని, గూగుల్ ఫారం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులలో జిల్లాలో మొత్తం 100 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని, ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 21, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కొత్తూర్లో అంజనీపుత్ర గ్రామ సంఘం ఆధ్వర్యంలో, వెంకట్రావుపేట గ్రామంలో వినాయక గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో, ఎల్లారం గ్రామంలో రాజరాజేశ్వర గ్రామ సంఘం ఆధ్వర్యంలో, గుల్లకోట గ్రామంలో లక్ష్మీప్రసన్న గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యాసంగి 2024-25 సంవత్సరానికి గాను రైతుల నుండి వరిధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లాలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. రైతు సంక్షేమంలో భాగంగా



ప్రభుత్వం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరిధాన్యం కొనుగోలు కొరకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో 3 లక్షల 31 వేల 935 మెట్రిక్ టన్నుల వరిధాన్యం దిగుబడి అంచనా వేయడం జరిగిందని, ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో 321 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయడంతో పాటు ఓ.ఆర్.ఎస్. అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం నిల్వకు అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్లను అవసరం మేరకు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోలు సమయంలో రైతుల వివరాలు, ధాన్యం వివరాలను ట్యాబ్లలో నమోదు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధిత రైతుకు రశీదు జారీ చేయాలని తెలిపారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో పాటించవలసిన నిబంధనలను రైతులకు వివరించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని జిల్లాలో ట్యాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు కేటాయించిన మేరకు త్వరగా తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఉత్పత్తుల నుంచి రక్షణ కోసం బిఐఎస్ మార్కు గల ఉత్పత్తులను మాత్రమె కొనుగోలు చేయాలి

**మంచిర్యాల,ఏప్రిల్21,సూర్య మేజర్ న్యూస్**

ప్రతి ప్రతి వినియోగదారుడు నకిలీ ఉత్పత్తుల నుంచి రక్షణ కోసం బిఐఎస్ మార్కు గల ఉత్పత్తులను మాత్రమె కొనుగోలు చేయాలని, ప్రతి వినియోగదారుడు బిఐఎస్ కేర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని, ఈ యాప్ ద్వారా వెండి, బంగారు నగలు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు బ్యూరో ఆఫ్ ప్రమాణాల ప్రకారము ఉన్నాయా లేవా అని



తెలుసుకోవచ్చని, మోసాల బారి నుంచి బయటపడవచ్చని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ వినియోగదారులకు సూచిస్తూ కోరారు. సోమవారం నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ కార్యాలయంలో జరిగిన బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ( బిఐఎస్) క్వాలిటీ కనెక్ట్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బిఐఎస్ కు చెందిన వరల్డ్ కన్జ్యూమర్ రైట్స్ డే -2025 బ్రోచర్లను ఆవిష్కరించారు క్యాట్కో ప్రతినిధులు మాణిక్ మిత్ర బృందాలుగా ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బిఐఎస్ స్టాండర్డ్స్ ను ప్రమోట్ చేస్తున్న కార్యక్రమం ఇది. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్నది. అన్ని జిల్లాల్లో వివిధ శాఖలకు చెందిన ఆయా జిల్లాల్లో ఉన్న అధికారుల తో బిఐఎస్ క్వాలిటీ కనెక్టు కాంపెనింగ్ 7.0 ప్రోగ్రాంలో భాగంగా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల జిల్లాలో కూడా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల్లో బిఐఎస్ సేవల గురించి మరింత అవగాహన పెంచుకోవడానికి ఇలాంటి సమావేశాలు ఉపయోగపడతాయని అన్నారు. గృహాలు, యువత మరియు ప్రభుత్వ అధికారులలో భారతీయ ప్రమాణాలు గురించి అవగాహన పెంచడం ఈ కార్యక్రఅమ అని, ఇది నాణ్యత , భద్రత రోజువారి జీవితంలో అంతర్భాగంగా ఉండేలా చేస్తుందన్నారు. ఇంతకు ముందున్న ఐఎస్ఐ మార్కు బిఐఎస్ గా మారిందని, ప్రతి వినియోగదారుడు ఈ విషయాన్ని తెలుసుకోవాలని బిఐఎస్ కెర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని తాము కొన్న బంగారము లేదా మొబైల్, గడియారము ఇలా అన్ని రకాల వస్తువుల నాణ్యత ప్రమాణాలను అందులో చెక్ చేసుకోవచ్చని, వాటి నాణ్యత ప్రమాణాలు ఉన్నాయా లేవా వాటికి సర్టిఫికెట్ ఉందా లేదా సరిచూసుకోవచ్చని, తద్వారా తాము కొన్న వస్తువుల నాణ్యత విషయంలో మోసపోవడం అనేది ఉండదని, ఒకవేళ మోసపోతే, తగు జాగ్రత్తలు తీసుకోవడానికి ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో పాటు అదనపు కలెక్టర్ మోతిలాల్, బిఎస్ఐ మంచిర్యాల జిల్లా ప్రతినిధి రాళ్ల బండి రాజన్న, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ రాజు వేర్, ఆర్టీవో సంతోష్ కుమార్, ఆర్డీవోలు హరికృష్ణ శ్రీనివాసరావు, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ దుర్గాప్రసాద్, లీడింగ్ బ్యాంకింగ్ మేనేజర్ కే తిరుపతి ఇతర అధికారులు. పాల్గొన్నారు.

### సమస్యల్ని పరిష్కరించడవతో
## కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 21, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల కార్పొరేట్ పరిధిలోని నాలుగవ వార్డు ఏరియా క్రిష్ణ కాలనీలో సర్వీస్ రోడ్డు పక్కన గల సెప్టిక్ ట్యాంక్ లీకేజీ కారణంగా వాటర్ బయటికి వచ్చి లొందలో వాటర్ నిల్వ ఉండడంతో



చుట్టుపక్కల ప్రజలకు దుర్వాసనతో దోమలు అధికమవడం మూలంగా దుర్వాసనను భరించలేని స్థానిక ప్రజలు కాంగ్రెస్ నాయకుడైన చిందం మల్లేష్ ను సంప్రదించగా విషయాన్ని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకవెళ్లడంతో వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని అధికారులను, నాయకులకు ఆదేశించడంతో నస్పూర్ పట్టణ ఇన్చార్జి నూకల రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ ధరణి మధు, మంచిర్యాల కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు ఆడెపు శ్యామల తదితరులు కార్పొరేట్ సిబ్బందితో జెసిబి సహాయంతో అక్కడ ఉన్న నీటిని తొలగించి సమస్యను పరిష్కరించడంతో స్థానిక ప్రజలు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఉపాది హామీ పనుల వద్ద
## కూలీలకు కనీసవసతులు కల్పించాలి.
### - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్

**కాగజ్నగర్ రూరల్ ,ఏప్రిల్ 21, సూర్య మేజర్ న్యూస్**


కాగజ్ నగర్ మండల పరిధిలోని అందెల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులవద్ద సోమవారం నాడు కూలీలసమస్యలు తెలుసుకుంటూ ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పని ప్రదేశంలో మంచినీళ్ల వసతి లేనందున పని ప్రదేశంలో ప్రభుత్వమే మంచినీళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కూలీలతో మాట్లాడుతూ ప్రతి కూలికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని కోరారు. వారం వారం కూలీలకు పే స్లిప్పులు అందజేయాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు భూములు లేని జాబ్ కార్డు కలిగిన కుటుంభా లందరికీ పథకాన్ని వర్తింపచేయాలని,ఏడాదిలో కనీసం 20 రోజులు పనిచేయాలనే నిబంధనను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో టెంట్ల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. కూలీలకు గడ్డపారలు తట్ట. బుట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధిలో కొలతల పద్ధతి రద్దుచేసి రోజు కూలి 600. ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని కోరారు. గత ఏడాదికి చేసిన పనులకు పెండింగ్లో ఉన్నటువంటి కూలిల బకాయిలు విడుదల చేయాలని కోరారు. కొత్తగా పనుల కొరకు వారం లో ఒకరోజుగ్రామ పంచాయతీ వద్ద దరఖాస్తులు తీసుకోవాలనిడిమాండ్ చేశారు.ఏప్రిల్ మే లో చేసే పనులకు అదనపు వేతనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.




## ఫలితాలే జీవితం కాదు... మీలోని శక్తే నిజమైన విజయం
### -వాడేకర్ లక్ష్మణ్, మోటివేషన్ స్పీకర్ & లైఫ్ కోచ్

**భైంసా రూరల్,ఏప్రిల్ 21,సూర్య మేజర్ న్యూస్**

ఫలితాలే జీవితం కాదు... మీలోని శక్తే నిజమైన విజయం వాడేకర్ మోటివేషన్ స్పీకర్ & లైఫ్ కోచ్ లక్ష్మణ్ అన్నారు.ఇంటర్మీడియట్



ఫలితాల వేళ. కొంతమంది ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. మరికొంతమంది భయంతో,ఆందోళనతో గడుపుతున్నారు. ఇదే సమయంలో ఒక విషయాన్ని ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలి ఫలితాలు మన జీవితం నిర్ణయించవు. మన ఆత్మవిశ్వాసం,మన కృషి,మన లక్ష్య నిబద్ధతే మన భవితవ్యాన్ని నిర్మిస్తుంది.ఈ రోజు మార్కులు తక్కువ వచ్చాయన్న బాధలో కొందరు తీవ్రమైన ఆలోచనల్లో పడతున్నారు. సుసైడ్ లాంటి ఆలోచనలు చేస్తున్నారు ఒక్క క్షణం ఆలోచించండి మీరు పొందిన మార్కులు అనేవి ఒక చిన్న పరీక్షలో వచ్చిన ఫలితాలు మాత్రమే. జీవితమంటే కేవలం ఒకే పరీక్ష కాదు. ఇది లక్షల అవకాశాల ప్రయాణం.తక్కువ మార్కులు వచ్చినవారు ఓటమిపాలైనవాళ్లు కాదు. మీరు ఇప్పుడే ఓడిపోలేదు. ఓడిపోవడం అంటే ప్రయత్నించకపోవడం. మీరు ప్రయత్నించారు, కష్టపడ్డారు అది సాక్షాత్తూ ఓ గొప్ప విజయం.మీ భవిష్యత్తును మీ స్కిల్స్, మీ టాలెంట్, మీ ఆత్మవిశ్వాసం తీర్మానిస్తాయి. కమ్యూనికేషన్, క్రియేటివిటీ, లీడర్షిప్, టీమ్ వర్క్, ప్రాబ్లమ్ సాల్వింగ్ లాంటి నైపుణ్యాలు మీ కెరీర్కు బలంగా నిలుస్తాయి.ఈ రోజు ఫలితాలు వచ్చి మనసు కుంగిపోతే...మీరు ఒంటరిని కాదు. మీతోపాటు ఎంతో మంది ఉన్నారు.తల్లిదండ్రులు, గురువులు, మిత్రులు వీరి ప్రేమ మీతో ఉంది.జీవితం ఎదో ఒక ఫలితంతో పూర్తవదూ. ఇది కేవలం తొలి మెట్టు మాత్రమే అని అన్నారు.

## దొంగతనాల నియంత్రణకు పలు సూచనలు చేసిన పట్టణ సి.ఐ.

**కాగజ్నగర్, సూర్య మేజర్ న్యూస్**

ఈ వేసవికాలంలో సెలవులకు ఊరె ళ్తున్నారా! అయితే పోలీసు వారి సూచనలు పాటించండి. ఒక్క సి. సి .కెమెరా 100 మంది పోలీసులతో సమానం.స్వీయ రక్షణ కు ఇంట్లో సి సి కెమెరాలు అమర్చుకోవటం మంచిది.మీ ఇంట్లో స్వీయ రక్షణ సిసి కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్లో మీ ఇంటిని,పరిసరాలను లైవ్/ ప్రత్యక్షంగా చూసుకొవచ్చు.సెక్యూరిటీ సర్వేలైన్స్కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి.సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకుని నేరాలు జరగకుండా నియంత్రించడానికి పోలీసులకు సహకరించండన్న సిఐ.మీరు ఊరు వెళ్లినట్లయితే మీ ఇంటి యొక్క లొకేషన్ మాకు షేర్ చేయండి. మేము నిఘా పెడతాం. మీడియాలో మీ లొకేషన్,ట్రావెల్స్,టూర్స్ ప్లాన్స్,ఎప్పుడు, ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ సమాచారాన్ని అప్డేట్స్ పెట్టకండి.ఊరికి



వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలి.సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్తో లాక్ వెయ్యడం మంచిది.నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్గా నియమించుకోవాలి.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ పరదా వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది.మీ పట్టణం,వార్డులు, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి.ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీలను నియంత్రించడం సులభం అవుతుంది అని కాగజ్ నగర్ పట్టణ ఇన్ స్పెక్టర్ పల్నాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## పోలీసు సాయుధ కార్యాలయాన్ని పరిశీలించిన ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, ఏప్రిల్ 21,సూర్య మేజర్ న్యూస్ :**
సాయుధ పోలీసు సిబ్బందికి క్రమశిక్షణతో పాటు నిజాయితీ తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.సోమవారం పోలీసు సాయుధ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ సందర్శించి సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ





విధులను నిర్లక్ష్యాన్ని వహించకూడదని సిబ్బంది కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ సక్రమంగా నిర్వహించాలి తెలిపారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విధులకు అనవసరంగా గైర్హాజరైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పేర్కొన్నారు.యువ పోలీసులకు సాంకేతికపరమైన విధులను కేటాయించడం జరుగుతుందని, ఉత్సాహం ఉన్నవారికి సంబంధిత విభాగాలలో విధులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు సాయుధ పోలీసులు సంసిద్ధంగా ఉంటూ ఎల్లవేళలా అప్రమత్తమై ఉండాలని సూచించారు. విధులలో ఎలాంటి సమస్యలున్న, ఇబ్బందులున్న తనకు తెలపాలని వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. స్పెషల్ పార్టీ సిబ్బంది విధులలో లాఠీ ని తప్పకుండా తీసుకువెళ్లాలని సూచించారు. సిబ్బంది విధులను రొటేషన్ పద్ధతిలో నిర్వహించాలని అధికారులకు సూచించారు. పోలీసు సిబ్బందికి ప్రతి ఒక్కరికి విడతలవారీగా సమానమైన విధులు కేటాయించి ఎలాంటి భేద భావాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఉన్న మోటార్ వెహికల్ అధికారి కార్యాలయాన్ని మరియు పోలీసులు వినియోగిస్తున్న వాహనాలను, వాటి రికార్డులను పరిశీలించారు. హోంగార్డ్ కార్యాలయన్ని పరిశీలించి హోంగార్డు సిబ్బంది చేస్తున్న విధులపై పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరి పూర్తి వివరాలను తెలుసుకొని వారు సర్వీస్ నందు చేసిన విషయాలను ఒక రికార్డు నందు పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టీ మురళి, ఎన్ చంద్రశేఖర్, శ్రీపాల్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ రాకేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనాన్ని ఆపి.. బంగారం అపహరించి

**బేల, ఏప్రిల్ 21, సూర్య మేజర్ న్యూస్ :**
దారి గుండా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఆపి మహిళ దగ్గరున్న




రెండు తులాల బంగారు నగలను దుండగులు అపహరించినట్లు అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి బేల పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు వివరాలను వెల్లడించారు. జైనథ్ మండలం కౌటా గ్రామానికి చెందిన సంతోష్ వందన దంపతులు ద్విచక్ర వాహనంపై మాంగ్రూడ్‌లోని తమ బంధువుల పెళ్లికి వెళ్లి వస్తున్న సమయంలో పాఠన్ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై ఎదురుగా ఇద్దరు దుండగులు ద్విచక్ర వాహనాన్ని ఆపారు. మేం పోలీసులం మీరు వెళ్లే దారిలో హత్య జరిగింది. బంగారం ధరించి తీసుకెళ్తున్నారని అడిగారు. ఒకవేళ బంగారం ఉంటే తీసి ఒక ప్యాకెట్‌లో పెట్టిస్తామని నమ్మించి వారి వద్ద ఉన్న బంగారు నగలను ఒక ప్యాకెట్‌లో పెట్టిస్తామని చెప్పడంతో సదరు మహిళా వారిని నమ్మి తన వద్ద ఉన్న బంగారాన్ని తీసి వారికి ఇచ్చింది. వాళ్ల వద్ద ఉన్న రాళ్ల ప్యాకెట్‌ను మహిళకు ఇచ్చి బంగారు నగలను తీసుకెళ్లిపోయారని కొద్దిసేపటి తర్వాత తీసి చూడగా అందులో బంగారానికి బదులు రాళ్లు ఉండగా మోసపోయామని భర్తతో కలిసి బేల పోలీస్ స్టేషన్ వచ్చి పిర్యాదు చేయగా బేల ఎస్ఐ దివ్య భారతి తమ సిబ్బందితో కలిసి సీసీ కెమెరాలను పరిశీలించారు. దొంగలను పట్టుకునేందుకు రెండు టీమ్ లను ఏర్పాటు చేశామని త్వరలోనే దుండగులు పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు. అదిలాబాద్ రూరర్ ఎస్సై కరుణాకర్ రావు ,పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విధివిధానాలపై సమీక్ష

**లక్ష్మణ చందా, ఏప్రిల్21, సూర్య మేజర్ న్యూస్.**
లక్ష్మణ్ చాందా మండలంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మండలంలోని ఇందరమ్మ కమిటీ సభ్యులతో



, పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇళ్ల విధి విధానాల గురించి లక్ష్మణ్ చందా ఎంపీడీవో రాధా రాథోడ్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. అర్హులైన నిరుపేద లబ్ధిదారులను, పారదర్శకంగా ఎంపిక చేయాలి. చివరగా మండల ప్రత్యేక అధికారి ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు ఎం.పీ.ఓ అమీర్ ఖాన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పోప్ ఫ్రాన్సిస్‌కు కంది శ్రీనివాస రెడ్డి ఘన నివాళి - ప్రజా సేవాభవన్‌లో సంతాప సభ

**ఆదిలాబాద్ ,ఏప్రిల్21,సూర్య మేజర్ న్యూస్**
పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచ క్రైస్తవులందరికి జీర్ణించుకోలేని వార్త అని నేడు వారందరికి దుర్దినమని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ



ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆదిలాబాద్ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో సంతాప సభను ఏర్పాటు ఏసారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పోప్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళ్లు అర్పించారు. ఆయన మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించారు.పోప్‌గా 2013 నుండి 2025 వరకు మొత్తం 12 సంవత్సరాలు ఆయన సేవ చేసారని తెలిపారు.పోప్ ఫ్రాన్సిస్ తన పాపసీ సమయంలో అనేక ప్రగతిశీల మార్పులను తీసుకువచ్చారన్నారు.సామాజిక న్యాయం, పేదల పట్ల మానవతా దృక్పథంతో సేవలు అందించిన గొప్ప వ్యక్తి అన్నారు. అంతేకాకుండా పత్రికల ద్వారా పర్యావరణ పరిరక్షణకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు.లింగ సమానత్వమును గౌరవిస్తూ చర్చిలో మహిళల పాత్రను ప్రోత్సహించారని కొనియాడారు. ఈసంతాప సభలో ఈ కార్యక్రమం లో జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని,తాజా మాజీ కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్,బండారి సతీష్,సంద నర్సింగ్,యెల్మెల్వార్ రామ్ కుమార్,ఆవుల వెంకన్న,షేక్ ఇమ్రాన్,జాఫర్ అహ్మద్,నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, బూర్ల శంకరయ్య, దాసరి ఆశన్న,మునిగేల విట్టల్,ఎం. ఏ షకీల్,ఎం.ఏ కయ్యుమ్,యెల్టి భోజా రెడ్డి,సుధాకర్ గౌడ్,అశోక్,సాహెబ్ రావు,చంద్రకాంత్ రెడ్డి,సాహెబ్రావు,ముక్కెర సంతోష్,ప్రభాకర్,ఎల్మ రామ్ రెడ్డి,మినుకు నారాయణ్ రెడ్డి,నిమ్మల ప్రభాకర్, పట్టేపు వసంత్,తానాజీ, పెందూర్ మోహన్, మోసిన్,నిమ్మల గౌతమ్ రెడ్డి,చంటి తదితరులు పాల్గొన్నారు.

## చెట్లు నరికిన ఇరువురి అరెస్ట్

**జన్నారం, ఏప్రిల్ 21, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం రేంజ్ చింతగూడా సెక్షన్ పరిధిలో గల పైడిపల్లి బీట్ లో ఇటీవల అక్రమంగా టేకు చెట్లను నరికిన కొత్త పుట్టిగూడ గ్రామానికి చెందిన పెంద్రం శ్రీనివాస్, వెడ్మ మధుకర్ లను సోమవారం అరెస్టు చేసి లక్షెటిపేట కోర్టులో హాజరుపరచగా వారికి మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించడం జరిగిందని చింతగూడ సెక్షన్ ఆఫీసర్ జాడి శివకుమార్ తెలిపారు. ఇంతకాలం పాటు చెట్లు నరికిన ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారని ఆయన తెలిపారు. లక్షెట్టిపేటకు జైలుకు తరలిస్తున్న సమయంలో బీట్ ఆఫీసర్లు లాలుబాయి, శ్రీనివాస్, బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.

## 12వ వార్డులో 40 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 21, సూర్య మేజర్ న్యూస్.**
క్యాతనపల్లి మున్సిపాలిటీ 12వ వార్డు మాజీ కౌన్సిలర్ బొద్దుల రమ్య ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో సుమారు 40 లక్షల రూపాయల డీఎంఎఫ్టీ



నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల పనులకు గాంధీనగర్ లో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు .అనంతరం కమీషనర్ మాట్లాడుతూ.. వార్డులో ఇంకా ఏమైనా మిగిలి ఉన్న పనులను మిగిలి ఉన్నట్టయితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఆయొక్క పనులను ఒక సంవత్సరం లో పూర్తి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, టిపిసిసి సెక్రటరీ పిన్నింటి రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, నాయకులు సంగ రవి, గుర్రాల సత్తయ్య, జనార్ధన్, మొగిలి, రాజయ్య, మల్లయ్య, విక్రమ్, సునీల్, మహిళా నాయకురాలు రాజమని, వనమాల తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**మందమర్రి, ఏప్రిల్ 21, సూర్య మేజర్ న్యూస్.**
ఆదరించు సేవా సమితి ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలో మార్కెట్ ఏరియాలోని సింగరేణి మైదానం ఎదురుగా చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదరించు సేవా సమితి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కాంపాటి మురళి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రయాణికులు రోడ్డు పక్కన కార్మికులు, సామాన్య ప్రజలకు దాహాన్ని తీర్చుకోవాలనేది మా సంస్థ లక్ష్యం అని, ఇదే మా సామాజిక బాధ్యత అని ఆయన తెలిపారు. ఒక లక్ష్యం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండడమే మా ఆదరించు సేవా సమితి యొక్క ప్రథమ లక్ష్యమని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా సామాజిక బాధ్యతగా గుర్తించి ఇలాంటి సేవ కార్యక్రమాలకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వరదరాబర్ట్, సీపతిరమేష్, తోగరి జూస్ప, వి రమేష్, జీ జాన్,వెంకటేష్, చిన్నప్ప, గొర్లపల్లి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షీ టీం మీద అవగాహన సదస్సు

**జైపూర్,ఏప్రిల్21,సూర్య మేజర్ న్యూస్ :**
జైపూర్ గవర్నమెంట్ స్కూల్ నందు షీ టీం వారు విద్యార్థులకు షీ టీమ్ అవగాహనా కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించేది షి టీం కర్తవ్యం అని, ప్రతి ఒక్కరు వారి పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలపాలని,




మహిళలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ నేరాల గురించి తెలిపారు. వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి సంబంధిత విభాగాలకు సమాచారం అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరి ఏ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే 6303923700 నెంబర్ సంప్రదించాలని కోరారు. అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలన్నారు, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు, శ్రావణ్,శ్రీలత,విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదింటి అడపిల్ల పెళ్లికి ఆర్థిక సహాయం

**కాసిపేట, ఏప్రిల్ 21, సూర్య మేజర్ న్యూస్**
పేదింటి ఆడపిల్ల విషయం తెలుసుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి రూ.10000లు ఆర్థిక సహాయం అందించినట్లు కాసిపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ తెలిపారు. కుమ్మరి రాజయ్య లక్ష్మీ కూతురు శివప్రియ పెళ్లికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ రూ.10 వేలు ఆర్థిక సహాయం చేయగా వాటిని మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ వారికి అందజేశారు. కార్యక్రమంలో నేతకాని సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం గోపాల్, మాజీ సర్పంచ్ రామటెంకి శ్రీనివాస్, జాడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

